విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 31, అక్టోబర్ 2023

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించండి

-విషజ్వరాలు ప్రబలుతున్నాయ్
తక్షణ చర్యలు తీసుకోండి
- సీసీఐ నాయకులు

విశాలాంధ్ర-గుంతకల్లు: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విషజ్వరాలు ప్రబలి పోతున్నాయని ఆయా ప్రదేశాల్లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజల ప్రాణాలు కాపాడాలని భారత కమ్యూనిస్టు మండల కార్యదర్శి రాము రాయల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో ఎమ్మార్వో ప్రతాప్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలు, డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా,మెదడు వ్యాపు, జ్వరాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లల నుండి వయో వృద్ధుల వరకు విపరీతంగా జ్వరాల భారిన పడుతున్నారని గుంత కల్లు ప్రభుత్వ హాస్పిటల్‌లో విష జ్వరాలతో రోగులు కిటకిట లాడుతున్నారన్నారు.వెంటనే వైద్య అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి ఫీవర్ సర్వేలు నిర్వహించాలన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచి మురికి కాలువలు శుభ్రం చెయించాలని,నీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ వెయ్యాలన్నారు.విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి మెరుగైన వైద్య సేవలపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు జి కొట్టాల, దోనిముక్కల, కసాపురం, దోసలుడికి, ఎఎస్ కొట్టాల, ములకలపెంట, గ్రామీణశాఖ కార్యదర్శిలు పాల్గొన్నారు.

గొర్రెలు మేకల పెంపకందార్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున
- ఏపీ చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లా వ్యాప్తంగా ఉన్న గొర్రెలు మేకల పెంపకం దార్ల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏపీ చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ప్రభుత్వం కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగ మయ్య, గొర్రెలు మేకల పెంపకం దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పోతలయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఆ సంఘం రాష్ట్ర సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ డిశంబర్ నెల 13 వ తేదీన డోన్ పట్టణంలో గొర్రెలు మేకల పెంపకం దార్ల రాష్ట్ర సదస్సు నిర్వహించ నున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జివాల పెంపకం దార్లందరూ జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గొర్రెలు మేకల పెంపకం దార్ల సమస్యలపై సదస్సులో చర్చించి భవిషత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎపి చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరి కృష్ణ, ఉపాధ్యక్షుడు నాగప్ప,నగర అధ్యక్షుడు గోవిందరాజులు, ఆత్మకూరు మండలం సిపిఐ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ , ఎపి మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు జానకి,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-రాప్తాడు: విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సేవలు ఎనలేనివని ఎస్ఐ పీవై ఆంజనేయులు కొనియాడారు. పోలీసు అమర పోలీసుల సంస్మరణ దినోత్సవాలకు సంఘీభావంగా సోమవారం ఉదయం ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రజలు, వాకర్స్, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో పోలీస్ స్టేషన్ నుంచి జాతీయ రహదారి మీదుగా గంగలకుంట రోడ్డు వరకు 2కె రన్ నిర్వహించారు. ప్రాణాలను లెక్కచేయకుండా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముందు వరుసలో ఉంటారన్నారు. రన్ అనేది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన వారిని స్మరించుకోవడానికి వారి త్యాగాలను గౌరవించడానికి సహాయపడే ప్రయత్నమన్నారు. 2కె రన్‌లో ప్రజలను, విద్యార్థులను భాగ స్వామ్యం చేసి పోలీస్ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సునీల్, సిబ్బంది భాస్కర్, ఆజాద్, నవీన్, మాధవ నాయుడు, అంజన్ కుమార్, ఆనంద్, తిప్పేస్వామి తదితరులు ఉన్నారు.

ఈద్గా కమర్షియల్ కాంప్లెక్స్‌ను అలైన్మెంట్ ప్రకారం రోడ్డు విస్తరణ చేయండి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈద్గా మసీదు కమర్షియల్ కాంప్లెక్స్ ను అలైన్మెంట్ ప్రకారమే విస్తీర్ణ చేయాలని యునైటెడ్ యాక్షన్ కమిటీ సభ్యులు జాఫర్ సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమికి వినతి పత్రం అందజేశారు. యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ, అనంతపురం అన్ని రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సమావేశాన్ని నిర్వహించామన్నారు. అనంతపురంలోని ముస్లిం మైనారిటీలు దాదాపు 40 ఏళ్లనాటి మసీదు కాంప్లెక్స విస్తరణ పేరుతో కూల్చివేయాలని అన్నారని, షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేత జరిగితే ప్రజల జీవనోపాధి, నిర్వహణ ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కీలకమైన అనంత మైనారిటీ సమస్యను పరిశీలించాలని కలెక్టర్‌ని కోరినట్లున చెప్పారు. ఖచ్చితమైన అలైన్‌మెంట్ ప్రకారం కూల్చివేత ప్రక్రియను అనుసరించాలని జేసీని కోరినట్లు చెప్పారు. మసీదు వాణిజ్యాన్ని కూల్చివేసే అవకాశం ఉంటే, అనంతపురం మున్సిపాలిటీలో ఈద్గా మసీదు స్థలం సేకరించిన భూమికి నాలుగు రెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించారలని,.. ఈద్గా మసీదు కాంప్లెక్స్ కూల్చివేతను ఆపాలని వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో యునైటెడ్ జాయింట్ ఆక్షన్ కమిటీ సభ్యులు ఎస్.మహబూబ్ బాషా, టి.చాంద్ బాషా,పి. అన్వర్ ఖాన్, కె. బాబ్జాన్, ఎస్. అస్లాం భాష,, టి సురాజ్ అహ్మద్, కే. అలిపిరా, ఎస్ షఫీ ఉల్లా, ఖాజా హుస్సేన్, ఎస్ జాకీర్ భాష, కె.ఖరీమ్ పాల్గొన్నారు.

మురుగునీటిని తొలగించాలి..

సిపిఐ నాయకుల నిరసన..

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని నందలపాడు మున్సిపాలిటీ కాంప్లెక్స్ ముందర ఉన్న మురుగు నీటిని తొలగించాలని సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో ఇంటి పన్ను, నీటి పన్ను తదితర పన్నులు మున్సిపల్ అధికారులు వసూలు చేస్తున్నారు.. కానీ అండర్ డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతులు చేయడంలో విఫలమయ్యారన్నారు. నందలపాడు ప్రాంతంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద డ్రైనేజీ వ్యవస్థ విఫలమై నీళ్ల రోడ్డుమీద పారుతుండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రామంజి, నాగేంద్ర, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు సాలవేముల సూరి, ఏఐటీయూసీ నాయకులు రమణ, శ్రీనివాసులు, ఉమాగౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని దిగువపల్లి గ్రామ సచివాలయ ఎదుట సోమవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి. రంగయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమతో పాటు ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలలో అత్యంత దారుణంగా కరువుఛాయలు ఏర్పడి వ్యవసాయ పనులు లేక గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు మండలాలుగా ప్రకటించి వ్యవసాయ కూలీలు, పేదల కుటుం బాలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ వ్య.కా.సం నియోజకవర్గ అధ్యక్షుడు, కార్యదర్శి నారాయణ రెడ్డి, వి.టి.రామాంజినేయులు, సిపిఐ మండల కార్యదర్శి ఎ.నాగరం గయ్య పాల్గొన్నారు.

పలు పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో నిర్వహించిన ఏం.ఫార్మసీ నాలుగో సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్ ఫలితాలు, నాలుగో సెమిస్టర్ (ఆర్17) సప్లిమెంటరీ, ప్రీ పీహెచ్డీ వింటర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ వాల్యుయేషన్ ఆచార్య ఇ.కేశవ రెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి.చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఫలితాలు జేఎన్టీయూ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

సిడి ఆసుపత్రికి పరిశీలించిన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాఈ.బి. దేవి అనంతపురం పట్టణం లోని సీడీ ఆసుపత్రి నందు బుక్కరాయసముద్రం ఆరోగ్య కేంద్రం.పరిధిలో దండువారిపల్లిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్స్ పరిశీంచారు. వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. జిల్లాలో ఈరోజు 2,587 మంది వైద్య సేవలు తీసుకోగా 347 మందిని వైఎస్ఆర్ కంటి వెలుగు కింద వైద్యం తీసుకొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద 50 మందిని మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు పంపినట్లు చెప్పారు.

పోలీసు అమరవీరుల సేవలు ఎనలేనివని

విశాలాంధ్ర-రాప్తాడు: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల సేవలు ఎనలేనివని ఎస్ఐ పీవై ఆంజనేయులు కొనియాడారు. పోలీసు అమర పోలీసుల సంస్మరణ దినోత్సవాలకు సంఘీభావంగా సోమవారం ఉదయం ఎస్ఐ ఆధ్వర్యంలో ప్రజలు, వాకర్స్, విద్యార్థులు, పోలీసు సిబ్బందితో పోలీస్ స్టేషన్ నుంచి జాతీయ రహదారి మీదుగా గంగలకుంట రోడ్డు వరకు 2కె రన్ నిర్వహించారు. ప్రాణాలను లెక్కచేయకుండా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ముందు వరుసలో ఉంటారన్నారు. రన్ అనేది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన వారిని స్మరించుకోవడానికి వారి త్యాగాలను గౌరవించడానికి సహాయపడే ప్రయత్నమన్నారు. 2కె రన్‌లో ప్రజలను, విద్యార్థులను భాగస్వామ్యం చేసి పోలీసు సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సునీల్, సిబ్బంది భాస్కర్, ఆజాద్, నవీన్, మాధవనాయుడు, అంజన్ కుమార్, ఆనంద్, తిప్పేస్వామి తదితరులు ఉన్నారు.

ఎంసెట్ మూడో కౌన్సిలింగ్ వెంటనే చేపట్టాలి

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: ఇంజనీరింగ్ బీటెక్ కోర్సులో మూడవ విడత కౌన్సిలింగ్ వెంటనే చేపట్టాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో డిఆర్ఓ గాయత్రి దేవి కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రమణయ్య, ఈ కుళాయిస్వామి మాట్లాడుతూ. .. ఏపీ ఎంసెట్ ఈ విద్యా సంవత్సరం మొదటి ,రెండవ విడత కౌన్సిలింగ్ చేపట్టగా కేవలం 60 శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. మిగతా 40 శాతం సీట్లు మిగిలి ఉన్నాయని తెలిపారు.. రెండవ కౌన్సిలింగ్లో సీటు వచ్చిన వారికి నచ్చని కళాశాలలో సీటు రావడంతో మూడవ కౌన్సిలింగ్ కోసం చాలామంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40% సీట్లు ఖాళీగా ఉన్నా కూడా మూడవ కౌన్సిలింగ్ నిర్వహించకుండా స్పాట్ పేమెంట్ ద్వారా సీట్లను భర్తీ చేయాలని చూస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలింగ్ చేపటకపోవడంతో ఒక విద్యార్థి సంవత్సరానికి రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయల వరకు చెల్లించి సీటు కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. పేద మధ్యతరగతి చదువుతున్న విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. అనంతపురం జిల్లాలో కూడా 35460 సీట్లు కేటాయించగా దాదాపు 21 273 మంది మాత్రమే చేరినట్లు తెలిపారు. ఇంకా 15 వేల సీట్లు ఖాళీగా ఉన్నాయి. అంటే 50 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు విశ్వ, వంశీ, శశి పాల్గొన్నారు.

సమస్యలపై కౌన్సిల్లో వినతిపత్రాలు పంపిణీ చేసిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పట్టణంలోని వలు సమస్యలపై గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులకు సీపీఐ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. కౌన్సిల్ జరుగుతున్న సమయంలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని కౌన్సిలర్లను డిమాండ్ చేశారు.పట్టణంలో ఉన్న వివిధ మతాలకు సంబంధించిన స్మశాన వాటికలకు వీధి దీపాలతో పాటు గ్యాంగ్ వర్క్ పెట్టి శుభ్రం చేయించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న గర్ల్స్ స్కూల్ వద్ద ఆటో పార్కింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణంలో విషజ్వరాలు ప్రబలిపోతున్నాయని టైఫాయిడ్, డెంగీ, ఇతర వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా దోమలు, ఈగల నివారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వీధిలైట్ల వద్ద తెల్ల పురుగులు అధికమై వాహన దారులు, బాటసారుల కళ్ళలో పడుతున్నాయని వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల పక్కన 10 స్థలాల్లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, పాత మునిసిపల్ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కాంపౌండ్‌కు ప్రక్కనే కొత్త టాయిలెట్స్ నిర్మిస్తున్నారని దీంతో దృవాసన,దుర్గంధం అధికమై రోగులు మరింత అనారోగ్య బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రావెల్స్ బంగ్లా రోడ్డులో బంకులు తొలగించాలని,హనుమాన్ సర్కిల్లో ఉన్న ప్రభుత్వ భూమిలో యోగా కేంద్రాన్ని , లైబ్రరీలను నిర్మించేందుకు చర్యలు పట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్,పట్టణ కార్యదర్శి గోపీనాథ్,సహాయ కార్యదర్శి గౌస్,ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు మల్లయ్య, పకీరప్ప కాలనీ ఇన్చార్జ్ దేవేంద్ర,నాయకులు దౌలా, నందు, బలరాం, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్యాంసుందర్, నర్సింలు పాల్గొన్నారు.

వాలంటీర్ల కుటుంబాలకు ఎమ్మెల్యే తోపుదుర్తి అండ..

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వంలో భాగంగా పనిచేస్తున్ వాలంటీర్ల కుటుంబాలకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు అండగా నిలిచారు. రామగిరి మండల కేంద్రంలో వాలంటీరుగా పనిచేస్తున్న రాజేష్ వ్యక్తిగత కారణాల వలన ఆత్మహత్య చేసుకోవడంతో. సోమవారం రామగిరికి వెళ్లి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాజేష్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి రూ.2లక్షల ఆర్థిక సాయం అందచేశారు. మరో వాలంటీర్ శశికళ భర్త ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. రామగిరికి చెందిన రజని అనే మహిళ భర్త మృతి చెందగా.. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా రాప్తాడు మండలం మరూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త పవన్ మాతృమూర్తి ఓబులమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మీకు తోపుదుర్తి కుటుంబం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి ఎంపీటీసీ సభ్యుడు జూటూరు పెన్నోబులేసు కుమారుడు గోవిందు ఆత్మహత్య చేసుకోవడంతో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వాటితో పాటు రామగిరిలోని పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ.50 వేలు విరాళం అందజేశారు.

రైతు సమస్యల పరిష్కరించడంలో విఫలం ..

విశాలాంధ్ర-నార్పల: రైతుల సమస్యలు పరిష్కరిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఏపీ రైతు సంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతల మల్లికార్జున ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్నాయని ఘాటుగా విమర్శలు చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏపీ రైతు సంఘం కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతలమల్లి కార్జున, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ, నారాయణ స్వామి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిన్నప్ప యాదవ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం వల్ల జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెల కొన్నాయని, కరువు సహాయక చర్యలు చేపట్టడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు, బ్యాంకులు కార్పొరేట్ కంపెనీల 25 లక్షల కోట్లు రుణాలు మాఫీ చేశాయని, దేశవ్యాప్తంగా రైతులకు ఇచ్చిన రుణాలు 19 లక్షల కోట్లని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల రుణాలను మాఫీ చేస్తున్న బ్యాంకులు ప్రభుత్వాలు రైతుల రుణాలను ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండలాధ్యక్షుడిగా జోసెఫ్, మండల కార్యదర్శిగా తుంపెర లలితమ్మను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, సహాయ కార్యదర్శి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు సుధాకర్, నాగరాజు, గోపాల్ పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య మహాసభలకు తరలిరండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర 15 వ మహాసభలు నవంబర్‌లో జరుగనున్నట్లు సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి వెల్లడించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో సమాఖ్య అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, నగర గౌరవాధ్యక్షురాలు కమ్మక్క, అధ్యక్షురాలు జానకి, సహాయ కార్యదర్శి యశోధతో కలసి మహా సభల గోడ పత్రికలను విడుదల చేశారు. నద్యాల లో జరిగే మహా సభల నేపధ్యంలో నవంబర్ 17న దాదాపు 5 వేల మంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించ నున్నట్లు తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని 18,19 వ తేదీల్లో సమాఖ్య ప్రతినిధుల మహాసభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

సాయిబాబా మందిరంలో చోరీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామ శివారులో వేదవతి హగరి నది. ఒడ్డున ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో హుండీ ధ్వంసం చేసి నగదు దోచుకెళుతున్న సంఘటన సీసీకెమె రాలో రికార్డు అయ్యింది. మందిరం చైర్మెన్ లాలూసాబ్, గ్రామస్థులు తెలిపిన వివరాలు.. సాయిబాబా మందిరంలో వరుసగా దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని ఏడాదిలోఇది నాలుగోసారి దొంగతనం. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి తలుపు తాళాలు పగులగొట్టి మందిరంలో ఉన్న హుండీని ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.15 వేల నగదు దోచుకెళ్లారు. ముఖానికి గుడ్డ కట్టుకుని హుండీని ధ్వంసం చేస్తూ నగదును తీస్తున్న దృశ్యాలు సీసీకెమెరాతో రికార్డు అయ్యాయి. బొమ్మనహాళ్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతపురం నుండి క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరిస్తున్నారు.

ఎస్పీని కలిసిన జోగినీ, బసివినులు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లాలోని ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు, తదితర ప్రాంతాలకు చెందిన బసివిని, జోగిని, మాతంగిలతో ఎస్పీ తన ఛాంబర్లో సమావేశమై వారి సాదక బాధకాలపై చర్చించారు. వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వారికి 2 నెలలకు సరిపడ నిత్యావసర వస్తువులు అందజేస్తామని తెలిపారు. బసివిని, జోగిని, మాతంగి సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమామహేశ్వరి, బసివిని, జోగిని, మాతంగిల సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ముఖ్యమంత్రి ప్రకటనపై హర్షం

విశాలాంధ్ర-తాడిపత్రి: తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట సభలో కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా.. తెలంగాణాలో బిసిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పడం హర్షించదగ్గ విషయమని ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ వై.రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగాలన్న, దేశ అభివృద్ధి జరగాలన్న, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, భారతీయ జనతా పార్టీకి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షు రాలు శ్రీమతి పురందేశ్వరి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగోల గోపి శ్రీనివాస్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్లోని బిసి కుటుంబ సభ్యులందరూ తమ తమ వారిని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న శ్రేయోభి లాషులకు తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేసుకునే దిశగా బలమైన అడుగులు వేయాలని కోరుతున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా కి ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ఓబీసీ సమాజం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు నాగరాజు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ బిజెపి పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్, రంగనాయకులు , తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.4.20 లక్షల చెక్కులను సోమవారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి బాధితులకు పంపిణీ చేశారు. ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామానికి చెందిన కె.వి కుల్లాయి స్వామికి రూ.3 లక్షలు విడపనకల్లుకు చెందిన బి.చిన్న వన్నూరు స్వామికి రూ.1,20 లక్షల చెక్కు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు అనేక వ్యాధులకు ఉచిత వైద్యం అందించే సదుపాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారని ఆరోగ్య శ్రీ కింద లేని వ్యాధుల చికిత్స నిమిత్తం ఖర్చు చేసిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందజేయడం జరుగుతున్నదని, అందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

1న సమాచార హక్కు చట్టంపై సమావేశం

విశాలాంధ్ర-ఉరవకొండ: నవంబర్ 1న బుధవారం స్థానిక విశ్రాంతి ఉద్యోగుల పెన్షనర్స్ భవన్‌లో సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం ఉరవకొండ నియోజకవర్గం కమిటీని ఏర్పాటు చేయుటకు సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాలు అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

అర్హులందరికీ ఇల్లు నిర్మిస్తాం ..

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో అర్హులై ఉండి ప్రభుత్వం ద్వారా హామీ పత్రాలు పొందిన లబ్ధిదారులందరికీ కూడా త్వరలోనే స్థలాలను చూపి ఇల్లు నిర్మిస్తామని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం ఉరవకొండలోని 589 సర్వే నెంబర్లు అర్హులైన లబ్ధిదారులకు స్థలాలుకు హద్దులు చూపుతూ నెంబర్లు కేటాయించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హులైన పేదలకు నకిలీ ఇళ్ల పట్టాలు ఇచ్చి మోసం చేశారని అన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 31, అక్టోబర్ 2023

ఎవరా సర్వేయర్లు..?

- రూ.3 లక్షలు తీసుకున్నది నిజమేనా...?
- ఈ పుకార్లలో నిజమెంత..?
- తహసీల్దార్ సురక్షితమేనా?

విశాలాంధ్ర–చిలమత్తూరు: ఓ సర్వేయర్ బాగోతం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఓ రియల్టర్ ప్రజల భూమితో పాటు ప్రభుత్వ ఇరిగేషన్ కాలువలు, భూములు ఆక్రమణ చేసుకున్నాడని గ్రామాలకు వెళ్లే దారులు ఆక్రమించుకొన్నాడన్న ఫిర్యాదులు అందడంతో తహశీల్దార్ ఆదేశాల మేరకు భూమిని కొలిచేందుకు కొందరు సర్వేయర్లు వీఆర్వోలు వెళ్లారు. అయితే ఆ తర్వాత ఇద్దరు సర్వేయర్‌లు ఆ రియల్టర్‌కు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటే కొంత సొమ్ము ముట్టచెప్పాల్సి ఉంటుందని డిమాండ్ చేసి దాదాపు రూ.3 లక్షల వరకు తీసుకున్నట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. ఇది సర్వేయర్‌ల కేనా లేనా ఇందులో తహశీల్దార్‌కు కూడా భాగముందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో పలుమార్లు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు తమకు దారిలేదని ఫిర్యాదు చేసినా ఏరోజూ తహశీల్దార్ సర్వేకి వెళ్లిన పాపాన పోలేదు.. దీంతో ఆ రియాల్టర్‌కి తహశీల్దార్‌కి మధ్య ఇద్దరు అధికార పార్టీ వ్యక్తులకు రాయబారం నడిపి దాదాపు రూ.30 లక్షలు మేలు పొందినట్లు ఆరోపనలు ఉన్నాయి. ఈ సారి ప్రజల నుండి తీవ్రమైన ఒత్తిడి, అధికారపార్టీ నుండి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్న భావన రావడంతో ఎట్టకేలకు సర్వే చేయాల్సి వచ్చినా గుట్టుచప్పుడు కాకుండా ఆ రియల్టర్‌కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చేందుకు సిద్ధంఅయి సర్వే చేసినట్లు తెలిసింది. అందుకు గాను ఆ రియల్టర్ ఇద్దరు సర్వేయర్‌లకు రూ.3 లక్షలు ఇచ్చినట్లు పుకార్లు షికార్లు కొడుతున్నాయి. ఇంతలా పుకార్లు షికారు చేస్తున్నా తహశీల్దర్ చప్పుడు చేయక మిన్నకుండటం చూస్తే పుకారులో వాస్తవం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ఆ రియల్టర్ ఆక్రమించుకున్న 300 ఎకరాల తాలుకు భూమిని గుర్తించి రీసర్వేలో భాగంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు పంచాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రియల్టర్‌లకు అనుకూలంగా ఉన్న ఆ ఇద్దరు సర్వేయర్‌లు ఎవరో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అంగట్లో ఇంజినీరింగ్ సీట్లు

- విద్యార్థుల పట్ల శాపంగా మారిన ఎంసెట్ మూడో విడత కౌన్సెలింగ్
- ఎంసెట్ మూడో విడత కౌన్సిలింగ్ నిర్వహించాలి..
- కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ నేతల వినతి

విశాలాంధ్ర బ్యూరో–శ్రీ సత్యసాయి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎంసెట్ మూడో విడత కౌన్సిలింగ్ నిర్వహించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో కలెక్టర్ అరుణ్‌బాబుకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వల్లం రాజేంద్రప్రసాద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లజేడు పవన్, చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగట్లో సరుకుల మాదిరిగా ఇంజనీరింగ్ సీట్లను అమ్మకానికి పెట్టిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ప్రతి ఏటా ఏపీ ఎంసెట్ మూడు విడతలగా కౌన్సిలింగ్ నిర్వహించి మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తారని కానీ ఈ విద్యా సంవత్సరంలో రెండు విడుదలగా కౌన్సిలింగ్ నిర్వహించి మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించకుండా యాజమాన్య కోటాలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించి ఒక్కొక్క సీటు మీద మూడు నుంచి రూ.4 లక్షల రూపాయలు దండు కోవడానికి ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. అదేవిధంగా కన్వీనర్ కోటాలో చేరే వారికి ప్రభుత్వమే బోధనా రుసు ములు చెల్లిస్తుందని యాజమాన్య కోటాలో చేరితే ఫీజుల విద్యార్థుల చెల్లిస్తారు.. కాబట్టి ప్రభుత్వం కూడా విద్యార్థులకు చెల్లించాల్సిన బోధన రుసుములు మిగిల్చు కునేలా ప్రయత్నిస్తుందని అన్నారు. అదేవిధంగా మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు వినతులు అందజేసిన ప్రభుత్వం పరిశీలిస్తుందని బస్సు యాత్రలకు ప్రాధాన్యత ఇచ్చి విద్యా వ్యవస్థను గాలికి వదిలేసారన్నారు. కొంతమంది విద్యార్థులు రెండవ కౌన్సెలింగ్లో సీటు వచ్చిన వారికి కొన్ని కళాశాలలో సరైన వసతులు లేక విద్యను అభ్యసిం చడానికి ఇబ్బందిపడి మూడవ కౌన్సిలింగ్ నిర్వహిస్తే వేరొక కాలేజీ ఆప్షన్ పెట్టుకోవడానికి ఎదురుచూస్తు న్నారని అన్నారు. 40% సీట్లు మిగిలి ఉన్న మూడవ కౌన్సిలింగ్ నిర్వహించక పోవడంతో రాష్ట్రంలో దాదాపు 20వేల మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారని అన్నారు. విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. తక్షణమే పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎంసెట్ మూడో కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటానికి సన్నదమవు తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు గణేష్, నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతులను ఆదుకుంటాం

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర–ధర్మవరం: వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న వేరుశనగ పంట నష్టపోయిన రైతులందరినీ తప్పక ఆదుకుంటామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేతో పాటు అధికారులు మండలంలోని పోతుల నాగేపల్లి గ్రామంలో వెంకటరామిరెడ్డి రైతు పొలంలో ఎండిపోయిన వేరుశనగ పంటను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. పంటకోత ప్రయోగాల ద్వారా వచ్చిన ఫలితాలను అధికారులతో ఆరా తీశారు. పంట దిగుబడులు చాలా తక్కువగా రావడం వల్ల పంట నష్టం నివేదికలను తయారుచేసి, ప్రభుత్వానికి పంపాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ నర్సిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ప్రజా ప్రతినిధులు, రైతులు, మండల వ్యవసాయ అధికారులు ముస్తఫా, రమాదేవి, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని బాలాజీనగర్ లో వివాహిత పద్మావతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని బాలాజీ నగర్‌కు చెందిన వెంకట రాముడు కుమారుడు వెంకట రాముడికి కల్లూరు గ్రామం ఎగువపల్లి కి చెందిన వెంకటాద్రి వెంకటలక్ష్మి దంపతుల రెండవ కుమార్తె పద్మావతిని ఇచ్చి 10 సంవత్సరాల క్రితం వివాహం ఘనంగా చేశారు. భార్యాభర్తలు ఇద్దరూ చీరలు పాలిష్ మగ్గం నేస్తూ జీవిస్తున్నారు. భర్త పద్మావతిని పుట్టింటికి వెళ్ళనీయకుండా వాళ్లను ధర్మవరానికి రానీయ కుండా వేధించేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి పద్మావతి చీరతో ఉరివేసుకొంది. సమాచారం అందుకున్న సీఐ అశోక్ కుమార్ తన సిబ్బందితో ఘటనా స్థలికి వెళ్లి ఆరా తీశారు. తల్లిదం డ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె అమ్మాయి ఆత్మహత్యకు భర్తతో పాటు అత్త, మామ, ఆడబిడ్డ పూర్తి కారణమని ఆరోపించారు. మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

రిజిస్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని కొత్తపేట రోడ్డులో గల సబ్ రిజిస్టర్ కార్యాలయమును స్థానిక కాయగూరల మార్కెట్ పై గల అంతస్తుల రూములకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు సబ్ రిజిస్టార్ అధికారి రమణరావు పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు గల కాయగూరల మార్కెట్‌పై గదులలో ఉన్నందున కార్యాలయం మార్చామని తెలిపారు. రిజిస్టార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

హెన్రీ డ్యూ నాంట్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర–ధర్మవరం: హెన్రీ డ్యూ నంట్ సేవలు చిరస్మరణీయ మని ఇండియన్ రెడ్ క్రాస్ ధర్మవరం శాఖ చైర్మన్ డాక్టర్ నరసిం హులు, శ్రీ సత్య సాయి జిల్లా వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్, కార్యదర్శి శివయ్య, కోశాధికారి డాక్టర్ సత్య నిర్ధారన్ తెలిపారు. సోమవారం ప్రపంచ రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూ నాంట్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవలు అందించే ప్రతి ఒక్కరినీ మనం మరువరాదని, వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. హేన్రి డ్యూనాంట్ మానవతావాది, సామాజికవేత్త, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు కావడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారున.. నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక విపత్తుల ద్వారా బాధపడుతున్న పేద ప్రజలకు రెడ్ క్రాస్ సంస్థ ఎల్లప్పుడూ సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ సభ్యులుగా చేరి, మరిన్ని సేవలను అందించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ధర్మవరంలో రెడ్ క్రాస్ సంస్థ వివిధ రకాల సేవలందిస్తోందని వ్యవస్థాపకులు ఆశయా లకు అనుగుణంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. ఇటీవలే స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా రక్తదాన శిబిరం విజయవంతం కావడం అందరి కృషేనని తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్తు లకు, రక్తం అవసరమైన వారికి కూడా రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.

జనసేన నాయకుడు రాజారెడ్డిపై దాడిచేసిన నిందితులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర–ధర్మవరం: ఇటీవల జనసేన పార్టీ నాయకుడు రాజారెడ్డిపై దాడిచేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలని కోరుతూ సోమవారం ఎస్పీ మాధవరెడ్డికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి వినతిపత్రాన్ని అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన రాజా రెడ్డిపై జరిగిన దాడి హేయనీయమని, దాడి చేసింది ఎవరు? చేయిం చింది ఎవరు? అనే విషయాలపై వెంటనే చర్య తీసుకోవాలని తెలి పారు. భవిష్యత్తులో కూడా మా జనసేన పార్టీ నాయకులు కార్యకర్త లపై దాడి చేసే అవకాశం ఉందని వాటన్నింటినీ పోలీసులు కట్టడి చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తనపై పెట్టిన అక్రమ కేసు గురించి ఎస్పీకు వివరించారు. స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ వెనివెంటనే విచారణ జరిపి తమకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అబా, కొత్తచెరువు మండల అధ్యక్షులు పూల శివప్రసాద్, కార్యదర్శి బొగ్గరం శ్రీనివాసులు, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి, గొట్లూరు జీవి, రవి, సుధాకర్‌రెడ్డి, భాషా పాల్గొన్నారు.

ఘనంగా పంచ నాథేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని కెపిటివీధిలో గల శ్రీ పంచ నాథేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 30వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది. మొదటి రోజు సోమవారం శని నారాయణస్వామి దేవాలయంలో పుణ్యాహవాచనం దేవానంది రక్షాబంధనం కలసస్థాపన నవగ్రహ ఆరాధన విగ్రహానికి క్షీరాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు మోహన స్వామి, శిష్య బృందం సుమంత్ కుమార్, లక్ష్మీపతి, రాజేష్ ఆచార్యులు, ఫణి కుమార్ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ విశేష పూజ లను నిర్వహించారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హెూమం అంగరంగ వైభవంగా కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపాలెం హరి ప్రసాద్, కార్యదర్శి రామ శేషయ్య మాట్లాడుతూ భక్తులు, దాతల సహాయ సహకారాలతో ఆలయాన్ని నిర్మాణం, విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గుడి అతి పురాతనమైన శివాలయం అని, జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేశామని చెప్పారున.

కంటి పట్ల జాగ్రత్తలు ఎంతో అవసరం

కంటి వైద్యాధికారి ఉరుకుందప్ప..

విశాలాంధ్ర–ధర్మవరం: కంటిపట్ల విద్యార్థులందరూ కూడా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని కంటి వైద్యాధికారి ఉరుకుందప్ప తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని నెహ్రూ నగర్ మున్సిపల్ హైస్కూల్లో 200 మందికి గతంలో కంటి పరీక్షలను నిర్వహించారు. తదుపరి కేవలం 6 మందికి కంటి చూపు పూర్తిగా దెబ్బ తినడం వల్ల వారికి హెడ్మాస్టర్ నాగేంద్ర, కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి, వార్డు ఇంచార్జ్ కత్తే పెద్దన్న చేతుల మీదుగా ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. తదుపరి కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికీ కంటి పట్ల వివిధ రకాల వైద్య చికిత్సలను ఉచితంగా అందించడంతోపాటు ఉచితంగా మందులు, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేయడం ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అనంతరం కంటి వైద్యాధికారి ఉరుకుందప్ప మాట్లాడుతూ కంటిని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులని, పిల్లలకు ఎక్కువగా సెల్లు ఇవ్వడం, టీవీలను అధికంగా చూపించడం లాంటివి జరిగితే కంటి చూపు పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కేవలం చదువు పై తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం చిన్న వయసు గల వారి నుండి వయోవృద్ధుల వరకు కంటిపట్ల వైద్య చికిత్సలను, కంటి ఆపరేషన్లను, కంటి మందులను, కంటి అద్దాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఇటువంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్‌కు కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర–ధర్మవరం: విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీలో నవంబర్ 1 నుంచి 10 వరకు జరగ నున్న ఎన్ఎస్ఎస్ వెస్టన్ ఫ్రీ రిపబ్లిక్ డే పరేడ్కు పట్ట ణంలోని కే.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం రెండో సంవత్సరం చదువుతున్న మద్దన శ్రావణి ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్. డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శ్రావణి చదువులో కూడా ముందంజలో ఉందని తెలిపారు. ఫ్రీ పరేడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని, ఢిల్లీలో నిర్వహించే జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవం పరేడ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుం దని తెలిపారు. తదుపరి ఫ్రీ పరేడ్‌కు ఎంపికైన శ్రావణికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ త్రివేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి–గోపాల్ నాయక్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల్లా, కిరణ్ కుమార్, పావని, భువనేశ్వరి, ఆనందు, హేమావతి, స్వామి, తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి ..

విశాలాంధ్ర బ్యూరో–శ్రీ సత్యసాయి: గోరంట్ల మండలం కేంద్రంలో సీనియర్ జర్న లిస్టు బీరే ఈశ్వరయ్యపై మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా జర్నలి స్టులు డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్లో జరిగిన స్పందనలో కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని పలుచోట్ల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టేలా కఠిన చర్యలు అమలు చేయాలని ఎస్పీ మాధవరెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులు మాట్లాడుతూ సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ కరువైందని మండిపడ్డారు. భావ ప్రకటన చట్టం ప్రకారం స్వేచ్ఛగా సమా చారాన్ని ప్రజలకు అందజేసేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడు తున్న వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పుల్లయ్య, రంగారెడ్డి, జయానందరెడ్డి, వర్కింగ్ జర్నలిస్టులు టిసి.గంగాధర్, షేక్షావలి, పసలచంద్ర, గూడాశీన, గోవిందప్ప, రాజా, వెంకటరమణా నాయక్, బ్రహ్మయ్య, రమణ, రాజేష్, తదితరులు, పాల్గొన్నారు.

ఐచర్ వాహనం బోల్తా .. ఒకరు మృతి

విశాలాంధ్ర–సోమందేపల్లి: టమోటో లోడ్‌తో వెళ్తున్న ఐచర్ వాహనం జాతీయ రహదారిపై బోల్తా పడడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు గాయపడ్డ సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకొంది. ఎస్సై విజయ్‌కుమార్ అందించిన సమాచారం మేరకు పావగడకు చెందిన రమేష్ నాయక్ ఐచర్ వాహనంలో టమోటాలు వేసుకొని అమ్మకానికి భాగేపల్లి వెళ్ళాడు. టమో టాలు అమ్ముకుని తిరుగు ప్రయాణంలో 44వ నంబర్ జాతీయ రహదారిలో పావగడకు వెళుతున్నాడు. వాహనం నల్లగొండరాయునిపల్లి వద్దకు రాగానే వాహనం బోల్తాపడింది. ప్రమాదంలో రైతు రమేష్ నాయక్ (40) అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ సునీల్ నాయక్, క్లీనర్ చిన్న నాయక్ లకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం బెంగళూరుకి తరలించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

విశాలాంధ్ర –బుక్కపట్నం: విద్యుత్‌షాక్ తగిలి యువ రైతు బాబావాలి(39) మృతి చెందిన సంఘటన మండలంలోని పాముదుర్తి గ్రామంలో నెలకొంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికిచెందిన యువ రైతు బాబావాలి తన పొలంలో మల్లెపూల మొక్కలను పెంచుతూ ఉండేవాడు. ఆదివారం సాయంత్రం మూడు గంటల సమయంలో మల్లెపూల మొక్కలకు నీరు పెట్టడానికి వెళ్లి స్టార్టర్ ఆన్ చేయగా ప్రమాదవశాస్తూ విద్యుత్ షాక్ తగిలి అక్కడే పడి పోయాడు. సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య కుటుంబ సభ్యులకు అనుమానం రావడంతో బావి దగ్గరికి వెళ్లి చూడగా స్టార్టర్ పెట్టి పడిపోనట్లు గుర్తించారు. చేతికి కాళ్లకు గాయాలు ఉండడంతో విద్యుదా ఘాతంతో మృతి చెందినట్లు గుర్తించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా సోమవారం మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పెనుగొండ ఆసుపత్రికి తరలించి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు నరసింహుడు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర–గుడిబండ: మందలపల్లి దళిత కాలనీలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో గుడిబండ ఎస్సై ముని ప్రతాప్, ఎంపీడీవో రామారావు, తహశీల్దార్ నాగభూషణం పాల్గొని దళితులు అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే తమ పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చే విధంగా మంచి విద్యాభ్యాసం చేయించాలని, తల్లిదండ్రులకు అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మందలపల్లి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన దళితులు పాల్గొన్నారు.

రీ సర్వే సక్రమంగా చేపట్టండి..

విశాలాంధ్ర–బత్తలపల్లి: రీసర్వే సక్రమంగా చేయకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటామని బాధిత రైతులు తహసిల్దార్ యగేశ్వరిదేవి వద్ద వాపోయారు. బత్తలపల్లి మండలం ఓబుళాపురం రెవెన్యూ పొలంలోని కోడేకండ్ల, రామాపురం గ్రామాలకు చెందిన రైతుల పొలాల్లో సర్వే అధికారులు రీ సర్వే చేపడుతున్నారు. గతంలో పాతిన గుర్తురాళ్లను ఆధారంగా సర్వే చేయకుండా ప్రస్తుతం ఉన్న గట్ల ప్రకారంగా సర్వే చేస్తున్నాడంతో భూములు హెచ్చుతగ్గులు వస్తున్నాయి వీటితో రైతులు దిగాలు చెందుతున్నారు. సోమవారం భారీ సంఖ్యలో రెండు గ్రామాల రైతులు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని స్పందన కార్యక్ర మంలో తమ గోడును వెల్లబోసుకున్నారు. తహసిల్దార్ యుగేశ్వరిదేవి మాటా డుతూ ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి..

విశాలాంధ్ర–కదిరి: మండలంలోని టీడీపీ, జనసేన పార్టీ నాయకుల ఉమ్మడి విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని టీడీపీ ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని తాయి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు వార్డు కౌన్సిలర్లు, మండల,కన్వీనర్లు, తెలుగు యువత, ఎస్సి, ఎస్టీ, బీసీ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష

- ఎమ్మెల్యే తిప్పేస్వామి..

విశాలాంధ్ర–గుడిబండ: మండల పరిధిలోని పి.సి.గిరి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ తిప్పేస్వామి పాల్గొని తానే స్వయంగా వైద్య సేవలు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరంలాంటిదని తెలిపారు. వైద్య శిబిరాల్లో వివిధ పరీక్షలు చేసి అవసరమైన వారికి అక్కడికక్కడే మందులు పంపిణీ చేశారు, రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతులుగా చేయడమే ధ్యేయం గా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని, అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు, ఈఓఆర్డి నాగరాజు నాయక్,స్థానిక సర్పంచ్ డీఎల్ యంజరేగౌడ్, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపిటిసి రామచంద్రప్ప, వైస్ సర్పంచ్ నాగలక్ష్మి ఆనంద్, తలకెర సర్పంచ్ రంగస్వామి, పంచాయతీ కార్యదర్శి అంబ రీష్, వైకాపా నాయకులు ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు రమేష్ ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు గిరిధర్‌నాయక్, సోషల్ మీడియా కోకన్వీనర్ రామచంద్ర, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ నాగన్న, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ అమ్మాజీ కావల్లేశ్వరి జలది ఉత్సవాలు

విశాలాంధ్ర– అగళి : మండల పరిధిలోని మధూడి గొల్ల హట్టి గ్రామంలో వెలసిన శ్రీ అమ్మాజీ కావల్లేశ్వరి శ్రీ చిత్ర లింగేశ్వర స్వామి రంగనాథ స్వామి శ్రీ సిద్దేశ్వర స్వామి శ్రీ తిమ్మప్ప స్వామి జలది జాతర మహెూత్సవాలు సోమవారం కన్నుల పండువగా సాగాయి. మహెూత్సవంలో భాగంగా మధూడి గొల్లహట్టి గ్రామం నుండి యాదవ కులస్తులు ఆదివారం నుంచే ఈ దేవుళ్లను వివిధ పూల మాలలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహిస్తూ మధూడి గ్రామం నుండి మేళతాళాలతో వాయిద్యాల నడుమ కర్ణాటక ప్రాంతం సిద్ధర బెట్ట పుణ్యక్షేత్రం ఆల యానికి చేర్చారు. అనంతరం సోమవారం గంగపూజ జలది ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు 5000 మందికి పైగా నలుమూలల నుండి వచ్చిన భక్తులతో సిద్ధరబెట్ట పుణ్యక్షేత్రం కిటకిటలాడింది. 20 సంవత్సరాల తర్వాత ఉత్సవాలను జరుపుకుంటున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

బ్యాంకు మేనేజర్‌ను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర–అమడగూరు: మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో గతంలో బ్యాంకు మేనేజగా పనిచేసిన పెంచల్ రెడ్డి దాదాపు 50 లక్షల రూపాయలు రైతుల పేరిట రుణాలను కాజేసి పరారయ్యారని, పెంచల్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ సోమవారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదుట రైతులతో కలిసి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి నాగన్న, పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి మున్నా మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో పనిచేసిన మేనేజర్ సిబ్బంది రైతుల పేరుతో రుణాలు చేసి ఆ రుణాలను బ్యాంకు మేనేజర్ ఖాతాలోకి జమ చేసుకొని, రైతులను మోసం చేశారని ఆరోపించారు. దాదాపు సంవత్సరం కాలం గడుస్తున్న, పలుమార్లు ధర్నాలు నిర్వహించిన బ్యాంకు మేనేజర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకు ఉన్నత అధికారులు ఇక్కడకు వచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని భీష్మించి కూర్చోవడంతో పోలీస్ సిబ్బంది బ్యాంకు మేనేజరు, ఆందోళనకారులతో మాట్లాడి మేనేజర్ పెన్సిల్ రెడ్డి రుణాలను రైతుల నుంచి వసూలు చేయమని, ప్రభుత్వ సంక్షేమ పథ కాలు కూడా జమ చేసుకోమని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

లేపాక్షి ఎస్ఐగా గోపీబాధ్యతల స్వీకరణ..

విశాలాంధ్ర–లేపాక్షి: లేపాక్షి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా గోపి సోమవారం బాధ్యత లను స్వీకరించారు. ఈయన ఓబులదేవరచెరువు (ఓడిసి) సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ఇక్కడికి వచ్చారు. ఎస్ఐకు సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సీని యర్ నాయకుడు నారాయణరెడ్డి, ఏఐటియుసి అధ్యక్షుడు గోవిందు,మారయ్య లు పూలమాలలు సెలవతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

గంగమ్మదేవి విగ్రహ పునఃప్రతిష్ఠ..

విశాలాంధ్ర–లేపాక్షి: పాత లేపాక్షిలో వెలిసిన పురాతన చెరువు గంగమ్మదేవి విగ్రహంను గ్రామపెద్దలు ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున ప్రతిష్టిం చారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి లేపాక్షి నికి చెందిన పాత్రికేయుడు ప్రభాకర్‌రెడ్డి రూ.10 వేల విరాళాన్ని అందజేశారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

విశాలాంధ్ర–అమడగూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలాధికారుల స్పందన కార్యక్రమం వద్ద ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయులు తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ఆర్‌సిపి నాయకులు మద్దతు తెలిపారు. పాత్రికేయులు మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యలను అను నిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మం జూరు చేయాలని కోరారు. తాహసిల్దార్ స్పందించి నెల రోజులలో కచ్చితంగా ఇంటి పట్టాలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.